పత్రికాప్రకటన కాకినాడ, 30.10.2018

జిల్లాలో మాతా, శిశు మరణాల స్థాయిని కనిష్ట స్థాయికి నియంత్రించేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తమ కాంపు కార్యాలయం నుండి డివిజనల్, సిహెచ్‌సి, పిహెచ్‌సి వైద్యాధికారులు, యండిఓలు, మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో జిల్లాలో మాతా, శిశు మరణాల నియంత్రణపై జారీచేసిన సూచనలను ఆయన సమావేశంలో అధికారులకు తెలియజేసి, వాటి సమగ్ర అమలుకు కార్యాచరణను సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో చోటుచేసుకునే ప్రతి గర్భధారణను తొలి త్రైమాసంలోనే హెల్త్ విజటర్లు, ఎంపిహెచ్ఓలు గుర్తించి నిరంతర వైద్య పర్యవేక్షణ కొరకు ఆయా పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలతో టాగింగ్ చేయాలని ఆదేశించారు. గుర్తించిన ప్రతి గర్భిణికి రక్తహీనత, హెమోగ్లోబిన్ శాతం, సుగర్, రక్తపోటు, హృదయ ఆరోగ్యం, ఎత్తుకు తగిన బరువు, మూత్రపరీక్షలు వంటి సమాచారాన్ని విధిగా నమోదు చేయాలని, హైరిస్క్ గర్భధారణ కేసులను ప్రతి 10 నుండి 15 రోజుల కొకసారి వైద్యఅధికారి పరిక్షించాలని ఆదేశించారు. హైరిస్క్ కారణాలను నిర్థారించి వాటి సవరణకు అవసరమైన వైద్య సేవలు అందించాలని, పిహెచ్‌సి, సిహెచ్‌సిలలో సాధ్యం కాని కేసులను రిఫరల్ ఆసుపత్రులకు సమగ్ర సమాచారంతో పంపాలన్నారు. పిహెచ్‌సి, సిహెచ్‌సిల పరిధిలో వచ్చే వారం రోజుల్లో ప్రసవించ నున్న గర్భిణుల సమచారాన్ని ప్రతి శనివారం వైద్యాధికారులు డియంహెచ్ఓ, డిసిహెచ్ఎస్‌లకు నిర్ధేశిత ప్రోఫార్మాలో సూచించిన అంశాలతో సమగ్ర సమాచార నివేదిక సమర్పించాలని, ఇరువురు అధికారులు ఆయా కేసులను రిఫరల్ ఆసుపత్రులకు కేటాయించి నిశిత వైద్య పర్యవేక్షణలో సురక్షిత ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. అనిమీయా వల్ల హైరిస్క్ కేసుల్లో మరణాలు సంభవించకుండా, ఆయా గర్భిణుల గ్రూపు రక్త నిల్వలను ముందుగానే రిఫరల్ ఆసుపత్రుల్లో సిద్దం చేసుకోవాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులకు నొప్పులు మొదలు కాగానే హెల్త్ విజిటర్లు స్వయంగా రిఫరల్ ఆసుపత్రులకు తొడ్కోని రావాలని ఆదేశించారు. క్షేత్ర ఆరోగ్య సిబ్బంది చంద్రన్న సంచార చికిత్సా వాహనం తమ ప్రాంతానికి వచ్చినపుడు తమ పరిధిలోని గర్భిణులందరికి తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించాలన్నారు. నమోదు చేసిన ప్రతి గర్భిణి ఆరోగ్య సమాచారం హెల్త్ విజిటర్, ఎంపిహెచ్ఓల వద్ద తప్పనిగా ఉండాలని, రికార్డు నిర్వహించని సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్య పర్యవేక్షణ, ముందస్తు జాగ్రత్తల్లో లోపాల కారణంగా మాతామరణాలు సంభవిస్తే అందుకు కారణమైన వారిని ఉపేక్షించేది లేదను జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని బస్టాండులు, రైల్వేస్టేషన్‌లు, దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద ప్రత్యేక వైద్య శిభిరాలు నిర్వహించి సైన్‌ఫ్లూ వ్యాధి, నివారణ గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాలనుండి సందర్శకులు వచ్చే దత్తపీఠం, కూనవరంలలోకూడా ఈ శిభిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో డియంహెచ్ఓ డా.టిఎస్ఆర్ మూర్తి, డిసిహెచ్ఎస్ డా.రమేష్ కిషోర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.యం.రాఘువేంద్రరావు, ఎన్ఆర్‌హెచ్ఎం వైద్యాధికారులు డా.కేశవప్రసాద్, డా.మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)